క్లుప్తంగా

నేడు వాహనాల వేలం

జియ్యమ్మవలస: మండలంలోని చినమేరంగి పోలీస్ స్టేషన్ పరిధిలో సారా కేసుల్లో పట్టుబడిన వాహనాలను ఈనెల 15న వేలం వేస్తున్నట్లు ఎస్సై కళాధర్ తెలిపారు. వివిధ కేసుల్లో పట్టుబడిన 5 ద్విచక్ర వాహనాలను పాలకొండ డీఎస్పీ ఆధ్వర్యంలో సాయంత్రం 3 గంటలకు వేలం వేయనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు ఆధార్ కార్డుతో పాటు రూ.1000 డిపాజిట్ చేసి వేలంలో పాల్గొనాలని కోరారు.

శివాలయాలకు భక్తుల తాకిడి



గొట్టివలస శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

గరుగుబిల్లి: పవిత్ర కార్తీకమాసం ప్రారంభం కావడంతో మండలంలోని పలు గ్రామాల్లోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడుతూ కనిపించాయి. మంగళవారం వేకువ జామునుంచే స్వామివారి దర్శనం కోసం భక్తులు ఆలయాల వద్ద బారులుతీరారు. మండలంలోని పెద్దూరు, రావుపల్లి, రావివలస, గరుగుబిల్లి, శివ్వాం, గొట్టివలస, ఉల్లిభద్ర, ఎస్ఆర్.పేట, తోటపల్లి, కొత్తపల్లి తదితర గ్రామాలలోని శివాలయాలలో రుద్రాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

జగనన్న ప్రగతి పథం పోస్టర్ ఆవిష్కరణ



ప్రగతి పథం ఐటీ ర్యాలీ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కళావతి

భామిని: రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగనన్న చేస్తున్న సంక్షేమ యజ్ఞంలో సాధించిన ఫలాలను ప్రజలకు అందిస్తూ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా వింగ్ ఆధ్వర్యంలో భామినిలో జగనన్న ప్రగతి పథం పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 18 తేదీన విజయవాడలో ఐటీ వింగ్ ఆధ్వర్యంలో చేపట్టనున్న ర్యాలీని విజయవంతం చేసి జగనన్న పథకాలను ప్రపంచానికి తెలియపర్చాలన్నారు. పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పంటల సాగులో ఆదర్శం..



పంటసాగులో ఆదర్శంగా నిలుస్తున్న మహిళా రైతు పువ్వల సావిత్రి

గుమ్మలక్ష్మీపురం: గుమ్మలక్ష్మీపురం మండలంలోని రాయగడ జమ్ము గ్రామానికి చెందిన గిరిజన మహిళ పువ్వల సావిత్రి పంటల సాగులో ఆదర్శంగా నిలుస్తోంది. జట్టు సంస్థ పర్యవేక్షణలో నాబార్డు సహకారంతో తనకున్న 8 ఎకరాల భూమిలో మామిడి, నిమ్మ, జామ, సపోటా, బత్తాయి తోటలతో పాటు టేకు మొక్కలు సాగు చేస్తోంది. అంతే కాకుండా వరితో పాటు చిరుధాన్యాలు, దుంప జాతులు, తీగజాతులు, ఆకుకూరలు, కాయకూరలు, బొప్పాయి, కరివేపాకు, పైనాపిల్ పంటలను కూడా అంతర పంటగా సాగుచేస్తోంది. ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగు చేస్తుండటంతో మంచి దిగుబడులు సాధిస్తోంది. ఇంటి అవసరాలు తీరిపోగా మిగిలిన పంటను మార్కెట్లో విక్రయించి లాభాలు పొందుతోంది. ప్రకృతి వ్యవసాయ విధానంలో ఆదర్శంగా నిలుస్తున్న సావిత్రిని 'మాతోట జీవ' ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి.ప్రబోధ్, జట్టు కోఆర్డినేటర్ జి.మురళీమోహన్ అభినందిస్తున్నారు.



పాలకొండ: పట్టణంలో 15వ వార్డు సమావేశంలో మాట్లాడుతున్న వైస్ చైర్మన్ హనుమంతురావు



గరుగుబిల్లి: గొట్టివలసలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎంపీపీ రామారావు, జెడ్పీ వైస్‌చైర్మన్ బాపూజీనాయుడు

పండగలా.. 'వై ఏపీ నీడ్స్ జగన్'

ఆంధ్రాకు మళ్లీ జగనే ఎందుకు కావాలి కార్యక్రమం పండగ వాతావరణంలో జరుగుతోంది. ప్రతి సచివాలయ పరిధిలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా దీన్ని నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా నాలుగున్నరేళ్లలో జగనన్న పాలనలో ప్రజలకు చేకూరిన లబ్ధిని వివరిస్తున్నారు. అభివృద్ధిని వివరిస్తూ మళ్లీ జగనే ఎందుకు కావాలో సవివరంగా ప్రజలకు చెబుతున్నారు. కార్యక్రమం జరిగిన ప్రతి చోట ప్రజల నుంచి విశేషమైన స్పందన లభిస్తుంది. – సాక్షి నెట్‌వర్క్

జగనన్నతోనే ఉజ్వల భవిష్యత్

● ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి



కొమరాడ: గంగారేగువలసలో ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలో వివరిస్తున్న ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి

కొమరాడ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి అన్నారు. మండలంలోని గంగారేగువలస గ్రామంలో మంగళవారం నిర్వహించిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ముందుగా జంఝావతి కూడలి వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామ సచివాలయం ఆవరణలో సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలను ప్రదర్శించే బోర్డును ఆవిష్కరించి మాట్లాడారు. నాలుగున్నరేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన మంచిని, చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఇదే విధంగా కొనసాగాలంటే మళ్లీ జగనన్నే సీఎం కావాలని, అందుకు మీరంతా మద్దతివ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి శ్యామల, జెడ్పీటీసీ ద్వారపురెడ్డి లక్ష్మి, పార్టీ కన్వీనర్ ద్వారపురెడ్డి జనార్దనరావు, జిల్లా కార్యదర్శి శెట్టి మధుసూదనరావు, కళింగ మల్లేశ్వరరావు, వైస్ ఎంపీపీ నంగిరెడ్డి శరత్‌బాబు, కొమరాడ, శివిని పీఏసీఎస్ అధ్యక్షులు మరడాన సూరపునాయుడు, పప్పల గోపాలకృష్ణ, సర్పంచ్ కోడి తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు. అలాగే గరుగుబిల్లి, జియ్యమ్మవలస, కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలాల్లో వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు.



పాలకొండ రూరల్: వెలగాడ సచివాలయ పరిధిలో రూ.10వేలు పింఛను పొందుతున్న ఎర్రా షణ్ముఖప్రియ కుటుంబ సభ్యులకు కరపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ బొమ్మాళి భాను తదితరులు



వీరఘట్టంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేసి ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు



జియ్యమ్మవలస: గెద్దతిరువాడలో ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలో వివరిస్తున్న సచివాలయ మండల కన్వీనర్ పల్ల అనంతనాయుడు



కురుపాం: బియ్యాలవలసలో నిర్వహించిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ గొర్లి సుజాత



గుమ్మలక్ష్మీపురం: తాటిశీలలో సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎంపీపీ దీనమయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు

కేవీకే సేవలపై అవగాహన



కేవీకే సేవలను విద్యార్థులకు వివరిస్తున్న శాస్త్రవేత్త ఉమాజ్యోతి

గుమ్మలక్ష్మీపురం: కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా రైతులకు అందించే వివిధ రకాల సేవలపట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని మండ ఎంపీపీ స్కూల్ హెచ్ఎం పి.దేవానంద్ అన్నారు. పాఠశాల విద్యార్థులను మంగళవారం కురుపాం మండలంలోని రస్తాకుంటాయి వద్ద ఉన్న కృషి విజ్ఞాన కేంద్రానికి క్షేత్రపర్యటనకు తీసుకువెళ్లారు. కేవీకేలో వివిధ రకాల పంటలపై చేస్తున్న పరిశోధనలు, వాటి ఆవశ్యకతను గృహవిజ్ఞాన శాస్త్రవేత్త ఉమాజ్యోతి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో సహోపాధ్యాయులు జి.గణేష్, సుబ్బారావు ఉన్నారు.

చినమేరంగి విద్యార్థుల ప్రతిభ



బహుమతులు పొందిన విద్యార్థులతో ఉపాధ్యాయుడు

జియ్యమ్మవలస: మండలంలోని చినమేరంగి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థిని నీలం అఖిల ఇటీవల జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో ప్రథమ బహుమతి పొందినట్లు హెచ్ఎం కె.ముత్యాలు తెలిపారు. అలాగే పాఠశాలకు చెందిన దొండ ముక్తేశ్వరికి వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో ద్వితీయ స్థానం సాధించినట్లు చెప్పారు. విద్యార్థినులతో పాటు వారికి శిక్షణ ఇచ్చిన సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు జి.చంద్రశేఖర్‌ను ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

వైఎస్సార్ బీమా అందజేత



బాధిత కుటుంబ సభ్యులకు నగదు అందజేస్తున్న సర్పంచ్, వైస్ ఎంపీపీ

కురుపాం: మండలంలోని నీలకంఠాపురం పంచాయతీ దెబ్బమానుగూడ గిరిజన గ్రామానికి చెందిన భాస్కరరావు ఇటీవల మరణించడంతో వైఎస్సార్‌బీమా తక్షణ సాయం కింద రూ.10 వేలును సర్పంచ్ అడ్డాకుల మన్మథరావు, వైస్ ఎంపీపీ బిడ్డిక అన్నాజీరావు మంగళవారం బాధిత కుటుంబానికి అందజేశారు. మిగిలిన మొత్తం నామినీ బ్యాంకు ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. కుటుంబ పెద్దను కోల్పోయి ఇబ్బందుల్లో ఉన్న వారికి వైఎస్సార్ బీమా ఆసరాగా ఉంటుందన్నారు. సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

రహదారి పనుల్లో అక్రమాల గుర్తింపు



సోషల్ ఆడిట్ నిర్వహిస్తున్న అధికారులు

సీతంపేట: ఉపాధి హామీ ద్వారా గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన రహదారి పనుల్లో పలు అక్రమాలు గుర్తించినట్లు సోషల్ ఆడిట్ ప్రజా వేదికలో వెల్లడైందని సంబంధిత అధికారులు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సోషల్ ఆడిట్ ప్రజావేదిక కార్యక్రమం మంగళవారం జరిగింది. డ్వామా పీడీ రామచంద్రరావు, అడిషనల్ పీడీ రమేష్‌రామ్, ఎస్‌టీఎం గౌరీశంకర్‌ల సమక్షంలో ఇటీవల గ్రామ స్థాయిలో పరిశీలించిన సోషల్ ఆడిట్ బృందం తమ నివేదికలు చదివి వినిపించారు. ట్రైబుల్ వెల్ఫేర్ ఇంజినీరింగ్ శాఖ చేసిన రహదారి పనులకు, రికార్డులకు, కొలతలకు క్షేత్ర స్థాయిలో చాలా వ్యత్యాసం ఉందన్నారు. చాలా చోట్ల రహదారి విస్తరణ, సెల్ టవర్లు నిర్మించిన చోట ఎవెన్యూ ప్లాంటేషన్, హార్టీకల్చర్ మొక్కలు పోయాయని వీటి స్థానంలో కొత్తవాటిని నాటాలన్నారు. గ్రామ వలంటీర్లు మూడు రోజులు మాత్రమే ఉపాధి పనిలో పాల్గొనాలని, అంతకంటే ఎక్కువ రోజులు కొందరు పనులు చేసినట్టు రుజువైందని సోషల్ ఆడిట్ బృందం గుర్తించారు. వీరి నుంచి రికవరీ పెట్టాలని ఏపీడీ సంబంధిత అధికారులకు సూచించారు. ఎంపీపీ బి.ఆదినారాయణ, ఏఎంసీ చైర్మన్ హెచ్.మోహన్‌రావు, ఎంపీడీఓ కె.గీతాంజలి, ఎస్ఆర్‌పీ తిరుపతిరావు, స్థానిక ఏపీడీ శ్రీహరి, ఏపీఓలు బాబురావు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

గుమ్మలక్ష్మీపురం: మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఎస్.సాల్మన్‌రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ కుంబురుక దీనమయ్య అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

రాష్ట్రంలో ప్రజారంజక పాలన

● ఎమ్మెల్యే కళావతి



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కళావతి

భామిని: ప్రజల వద్దకే ప్రభుత్వం తెచ్చేందుకు గ్రామాల్లో సచివాలయాలు ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగనన్నకే సాధ్యపడిందని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. పీఆర్ ఏఈ పి.గౌరీశంకర్ ఆధ్వర్యంలో బాలేరు గ్రామంలో సుమారు రూ.40లక్షల వ్యయంతో నిర్మించిన సచివాలయ నూతన భవనాన్ని మంగళవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. జేసీఎస్ కోఆర్డినేటర్ కొత్తకోట చంద్రశేఖర్, మేడిబోయిన చలపతిరావు ఆధ్వర్యంలో శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. భవన నిర్మాణంలో పనులు పూర్తి చేయకుండా బిల్లులు చెల్లించ వద్దని ఎమ్మెల్యే కళావతి సూచించారు. మండల పార్టీ అధ్యక్షుడు తోట సింహాచలం, రొక్కం రామారావు, కిల్లారి చంటి, ఎంఎంఎస్ అధ్యక్షురాలు కొండగొర్రి సరోజిని, ఏపీఎం భవానీ, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న స్వర నీరాజనం

సాలూరు: స్వరమిత్ర కబీర్‌షా సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన స్వర నీరాజనం కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. ఈ మేరకు కబీర్‌షా 16వ సంస్మరణ దినోత్సవ కార్యక్రమాన్ని పట్టణంలోని సీతారామ ధర్మశాల వద్ద మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కబీర్‌షా పార్టీ ఆర్కెస్ట్రా గాయనీగాయకులు ఆలపించిన సినీ గీతాలు శ్రోతలను అలరించాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన వారు కబీర్‌షా గొప్పతనాన్ని, ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకుని ఘనంగా నివాళులు అర్పించారు.

సుపరిపాలన జగనన్నతోనే సాధ్యం



సంక్షేమ పథకాలపై లబ్ధిదారులకు వివరిస్తున్న ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి

● ఎమ్మెల్యే కళావతి

భామిని: గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల పేరున ప్రజలను దోచుకొన్నారని, ప్రస్తుతం సీఎం జగనన్న పాలనలో మచ్చుకైన అవినీతి మాట వినబడడం లేదని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. మండలంలోని బాలేరు, సొలికిరిలలో జేసీఎస్ కోఆర్డినేటర్ కొత్తకోట చంద్రశేఖర్, సర్పంచ్ జామి ప్రభాకర్, ఎంపీటీసీ పాలక ఉషారాణి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పార్టీలతీతంగా అందరికీ అందుతున్నాయని చెప్పారు. కాపు కార్పొరేషన్ డైరక్టర్ మేడిబోయిన శ్రీవాణీ, పార్టీ అధ్యక్షుడు తోట సింహాచలం, వైస్ ఎంపీపీ బి.ధర్మారావు, బూస బాలకృష్ణ, ఎంపీడీఓ ఉమామహేశ్వరి, ఏపీఎం డి.భవానీ, ఏపీఓ తులసీదాస్, ఆర్ఐ ఎస్.రాంబాబు, పార్టీ నాయకులు రొక్కం రామారావు, చిన్నయ్యదొర, కిల్లారి చంటి, బొడ్డేపల్లి ప్రసాద్, సర్పంచ్‌లు తోగరాన శ్రీను, జామి బైరాగి, కొత్తూరు ప్రసాద్, శివ్వాల తిరుపతి, ఎస్.బాలయ్య, పిరపక శ్రీను కార్యకర్తలు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు రెడ్‌క్రాస్ సాయం



బాధితులకు సామగ్రి అందజేస్తున్న శ్రీరాములు, తదితరులు

గరుగుబిల్లి: అగ్నిప్రమాద బాధితలకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అండగా ఉంటుందని చైర్మన్ మంచిపల్లి శ్రీరాములు అన్నారు. మండలంలోని కొంకడివరం గ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో ఇళ్లు కోల్పోయిన బాధితులను మంగళవారం ఆయన పరామర్శించారు. రెడ్‌క్రాస్ సొసైటీ తరపున బాధితులకు స్టీల్ సామగ్రి, నిత్యావసర వస్తువులు, దుస్తులను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అల్లు అప్పలనాయుడు, సొసైటీ సభ్యులు జి.అప్పలరాజు, కె.సీతారాం, బి.వెంకటరమణ, బి.రామకృష్ణ, వై.జనార్దనరావు, తదితరులు పాల్గొన్నారు.

నేడు 'వీక్షిత్ భారత్ సంకల్ప యాత్ర'



ఏర్పాట్లపై అధికారులకు సూచనలిస్తున్న ఐటీడీఏ పీఓ విష్ణుచరణ్

గుమ్మలక్ష్మీపురం: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను షెడ్యూల్ తెగల ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించేందుకు నిర్వహించనున్న 'వీక్షిత్ భారత్ సంకల్ప యాత్ర'ను గుమ్మలక్ష్మీపురంలో బుధవారం నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను పార్వతీపురం ఐటీడీఏ పీఓ సి.విష్ణుచరణ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుమ్మలక్ష్మీపురం మండలంలోని అన్ని గిరిజన గ్రామాల్లో ఈనెల 15 నుంచి 30 వరకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. గుమ్మలక్ష్మీపురంలో నిర్వహించే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమం విజయవంతం అయ్యేలా అధికారులు కృషి చేయాలని కోరారు. ఆయన వెంట తహసీల్దార్ జె.రాములమ్మ, వైకేపీ ఏపీఎం ఆదయ్య, సర్పంచ్ బి.గౌరీశంకరరావు తదితరులున్నారు.

నవధాన్యాల సాగుతో భూసారం మెరుగు



విత్తనశుద్ధిపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఎఫ్ఏ అన్నపూర్ణమ్మ

గరుగుబిల్లి: భూమిని సారవంతం చేసుకోవాలని ప్రకృతి వ్యవసాయం విభాగం (ఎస్ఎఫ్ఏ) జి.అన్నపూర్ణమ్మ అన్నారు. మండలంలోని చిలకాం గ్రామంలో రబీలో నవధాన్యాల సాగు, విత్తనశుద్ధిపై మంగళవారం రైతులకు అవగాహన కల్పించారు. నవధాన్యాలను బీజామృతంతో ఎలా శుద్ధి చేయాలో వివరించారు. వరిపంట కోతకు వారం రోజుల ముందు అపరాల పంటలు వేసుకోవాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ విధానంలో పంటలు సాగు చేయడం వల్ల తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు పొందవచ్చన్నారు. ఈ దిశగా రైతులు ఆలోచన చేయాలన్నారు.

వాహన తనిఖీలు



వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులు

భామిని: మండలంలోని లివిరి కూడలి వద్ద ఏఎస్‌ఐలు కాంతారావు, రమణమూర్తి ఆధ్వర్యంలో బత్తిలి పోలీసులు ముమ్మరంగా మంగళవారం వాహన తనిఖీలు నిర్వహించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, లైసెన్సు లేని వారు వాహనాలు నడపరాదని సూచించారు.

వేడుకగా బాలల దినోత్సవం

నేటి బాలలే రేపటి పౌరులని పలువురు పేర్కొన్నారు. నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని మంగళవారం పలుచోట్ల వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలలకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పలు పోటీలు బాలలకు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. – సాక్షి నెట్‌వర్క్



వీరఘట్టం: కంబరవలస ప్రాథమిక పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న విద్యార్థులు



పాలకొండ: ఓని ఉన్నత పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



కురుపాం: కురుపాం-3 అంగన్‌వాడీ కేంద్రంలో నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీడీపీఓ విజయగౌరి, సిబ్బంది



సీతంపేట: బాలికల ఆశ్రమ పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



కొమరాడ: మాదలింగి జెడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించిన బాలల దినోత్సవంలో మాట్లాడుతున్న గంటేడ గౌరునాయుడు